# అభివృద్ధి చూసి ఆశీర్వదించండి..

**ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి .. జోరుగా ఇంటింటి ప్రచారం..బండారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని పలు కాలనీల వాసుల ప్రతిజ్ఞ**

రామంతాపూర్, నవంబర్ 1 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి.. తనను ఆశీర్వదించాలని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాచారం డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ శాంతిసాయి జెన్‌శేఖర్‌తో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి ఆత్మీయంగా పలుకరించారు. మహిళలు, ఓటర్లు, పలుకాలనీల వాసులు బండారి లక్ష్మారెడ్డికి పూలమాలు వేస్తూ మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ.. ఉప్పల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని న్నారు. ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బండారిని లక్ష మెజార్టీతో గెలిపిస్తామని పలు కాలనీల వాసులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాచారం ఓల్డ్ విలేజ్‌లో బండారి లక్ష్మారెడ్డికి తమ పూర్తి మద్దతు ఇస్తున్నామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***చిలుకానగర్ డివిజన్‌లో ..***

చిలుకానగర్‌లో డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మల్లికార్జుననగర్‌లో వడ్డెర సంఘం అధ్యక్షుడు వరుసు లింగయ్య, సంఘం సభ్యులు 100 మంది బండారి లక్ష్మారెడ్డికి తమ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వడ్డెర సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీశైలం, ఎండీ కాసిం, ఓర్పు రవి, ఎస్. రాజు, నరహరిచారి, బాలయ్య, రామకృష్ణ, సునీత, మహేశ్వరి, కృష్ణసుందర్, లక్ష్మమ్మ, శివ, యాదమ్మతోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***భారీ మెజార్టీతో గెలిపిస్తాం..***

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్‌శేఖర్ స్పష్టం చేశారు. బుధవారం నాచారంలోని పలుప్రాంతాల్లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 400కే గ్యాస్ సిలిండర్ అంటూ ప్లకార్డులు పట్టుకొని వినూత్నంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఉందన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వానికే ఓటర్లు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

***హబ్సిగూడ డివిజన్‌లో..***

హబ్సిగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో పలువురు మహిళలు బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు యాదమ్మ, భాగ్యలక్ష్మి, ధనలక్ష్మితోపాటు పలువురు పాల్గొన్నారు.

***బీఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన..***

చర్లపల్లి, నవంబర్ 1 : చర్లపల్లి డివిజన్‌లో చేపడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన వస్తుందని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నా రు. బుధవారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు డివిజన్‌లో ప్రచారను ముమ్మరం చేస్తున్నామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించి ప్రచారం చేస్తున్నామని, ప్రచారంలో కాలనీవాసులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. డివిజన్‌లో బూత్‌కమిటీలు ఏర్పాటు చేశామని, బూత్‌ల వారీ గా ప్రచారం నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్ గౌడ్, కనకరాజుగౌడ్, పండాల శివకుమార్‌గౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, కడియాల యాదగి రి, లక్ష్మారెడ్డి, గిరిబాబు, కొమ్ము సురేశ్, కడియాల బాబు, కొమ్ము రమేశ్, సానెం రాజుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్‌రాజు గౌడ్, రెడ్డినాయక్, సుభాష్, మురళి, పాండు, వెంకట్ రెడ్డి, న జీర్, పుష్పలత, అలీ, బాల్‌నర్సింహా, నవనీత, సత్తెమ్మ, లలి త, సోమయ్య, ముత్యాలు, రాధకృష్ణలతో పాటు పెద్ద సంఖ్య లో కాలనీవాసులు పాల్గొన్నారు.



నాచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని శపథం చేస్తున్న కాలనీ వాసులు



బండారి లక్ష్మారెడ్డికే మా మద్దతు అని ఏకగ్రీవ తీర్మాన కాపిని ఆయనకు ఇస్తున్న నాచారం ఓల్డ్ విలేజ్ వాసులు




నాచారంలో ప్ల కార్డు పట్టుకొని ప్రచారం చేస్తున్న స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ శాంతి



హబ్సిగూడ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మహిళలు




చిలుకానగర్‌లో ప్రచారంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి , నాయకులు



చర్లపల్లి డివిజన్, అంబేద్కర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, నాయకులు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రామంతాపూర్, నవంబర్ 1 : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఉస్మానియా యునివర్సిటీ క్యాంప్ నంబర్ 4లోని ఈఐ హాస్టల్‌లో కుక్ గా పనిచేస్తున్న సుధాకర్ ఆనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు అతని కుటుంబానికి ట్రస్టు సభ్యులు సోమిరెడ్డి,కలేరు జైనవీన్ కైలాష్‌గౌడ్‌లు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రవీందర్‌రెడ్డి, నగేశ్,కాలనీ వాసులు కనకరాజు, నరేశ్, భూపతి పాల్గొన్నారు.



సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న ట్రస్టు సభ్యులు



ఈసీఐఎల్ పరిశ్రమ ఈఎంఎస్‌డీ డివిజన్ వద్ద నిర్వహించిన ప్రచారంలో ఓటర్‌కు మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

## కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**

చర్లపల్లి, నవంబర్ 1 : ప్రభుత్వ, ప్రైవేట్ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ పరిశ్రమ ఈఎంఎస్‌డీ వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఆయన హాజరై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో ఈసీఐఎల్ యూనియన్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు నేమూ రి మహేశ్‌గౌడ్, కాసం మహిపాల్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, నవనీతా రెడ్డి, జాన్‌రెడ్డి, శ్రీదేవి, రెడ్డినాయక్, రాంచందర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో ముమ్మరంగా ప్రచారం..

కాప్రా, నవంబర్ 1: కాప్రా డివిజన్‌లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం పార్టీ శ్రేణులు బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మొత్తం ఐదు బృందాలుగా విడిపోయిన నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పార్టీ కర పత్రాలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐఓబీ బ్యాంక్ కాలనీ, రాజీవ్ ఎన్‌క్లేవ్, పద్మారావునగర్, గౌరీనాథపురం, ఎన్ఆర్ఐ కాలనీ, ఆర్టీసీ కాలనీలో జోరుగా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్ ఆధ్వర్యంలో మహ్మదీయకాలనీలో మరో బృందం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.



కాప్రా డివిజన్, మహ్మదీయకాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్ గెలుపుకోసం ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు..



ఉప్పల్ డివిజన్, ఇందిరానగర్‌కు చెందిన 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో సైనిక్‌పురిలోని కార్యాలయంలో అరటికాయల భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బండారి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంతోష్‌రెడ్డి, సుధాకర్, మల్లేశ్, శ్రీరామ్, రాములు, శివ పాల్గొన్నారు. *– కాప్రా, నవంబర్ 1*